మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో బీఆర్ఎస్ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఊర్కొండ, మార్చి 11 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. అనంతరం స్థానిక సంస్థ ఎమ్మెల్సీగా నవీన్ రెడ్డి బలపరుస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వారిలో యూత్‌వింగ్ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ, గోపాల్‌గుప్తా, నాయకులు జంగయ్య, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

పీఆర్ఎల్ఐ పంప్ హౌస్ 400కేవీ పనుల పరిశీలన

పంప్ హౌస్ వద్ద సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న చీఫ్ ఇంజినీర్ శ్రీరామ్‌నాయక్

కొల్లాపూర్ రూరల్, మార్చి 11: మండలంలోని ఎల్లూరు సమీపంలో పీఆర్ఎల్ఐ పంప్ హౌస్ వద్ద 400కేవీ పనులను సోమవారం విద్యుత్ శాఖ సీఈ శ్రీరామ్ నాయక్, ఎస్ఈ మణిక్యరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తక్షణమే ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సూచించారు. వారి వెంట డీఈలు, ఏఈలు ఉన్నారు.

వేరుశనగకు రూ.7,190 ధర

కల్వకుర్తివ్యవ సాయ మార్కెట్‌కురై తులుతీ సుకొచ్చినవేరు శనగ

కల్వకుర్తి, మార్చి 11 : కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం వేరుశనగకు రూ.7,190 గరిష్ఠ ధర పలికింది. వ్యవసాయ మార్కెట్‌కు 178మంది రైతులు 5,259 బస్తాల వేరుశనగను విక్రయించేందుకు తీసుకువచ్చారు. రైతులు తీసుకువచ్చిన వేరుశనగకు వ్యాపారులు టెండర్ విధానం ద్వారా ధరలు నిర్ణయించారు. మధ్యస్థ ధర రూ.6,361, కనిష్ఠ ధర రూ.5,261కి వేరుశనగకు వ్యాపారులు కొనుగోలు చేశారు. నెల రోజులుగా వేరుశనగ ధరలు పెరగకపోవడంతో గత్యంత రం లేని స్థితిలో రైతులు వేరుశనగ ధాన్యా న్ని విక్రయిస్తున్నారు. ఆర్థికంగా ఎంతో కొంత ఉన్న రైతులు మాత్రం ధర తక్కువగా వస్తుందని వేరుశనగను తమ ఇండ్ల లో నిలువ చేసుకున్నారు. వేరుశనగ మార్కెట్‌కు వచ్చిన కొత్తలో రూ.8,500 ధర పలికింది. మార్కెట్‌కు వేరుశనగ క్రమక్రమంగా పోటెత్తడంతో వ్యాపారులు సిండికేట్‌గా మారారని రైతులు ఆరోపిస్తున్నారు. దాదాపు 20రోజులపాటు అధిక ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు క్రమక్రమంగా ధరలు తగ్గిస్తూ కొనుగోలు చేశారు. కాగా వేరుశనగ ధర దాదాపు రూ.1,500 వరకు తగ్గింది. దీంతో గరిష్ఠ ధరకు కేవలం 5,6 బస్తాలు మాత్రమే కొనుగోలు చేస్తారు. మిగతా వేరుశనగ ధాన్యమంతా రూ.5వేల నుంచి రూ.6,500వరకు మాత్రమే ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తారు. రైతులు గత్యంతరం లేక వ్యాపారులు నిర్ణయించిన ధరకే వేరుశనగకు విక్రయిస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో..

రిటైర్డ్ ఉద్యోగి అంత్యక్రియలు

అంత్యక్రియలుని ర్వహించిన విశ్రాంత ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, మార్చి 11: బంధువర్గం లేని ఓ రిటైర్డ్ ఉద్యోగి మృతదేహానికి సోమవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు హరినాథశర్మ(87) కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా కూతురు పెళ్లి చేసుకొని వెళ్లిపోగా, కుమారుడితో కలిసి ఉంటున్న ఆయన ఆదివారం మృతి చెందాడు. కాగా బంధువర్గం ఎవరూ లేక పోవడంతో విశ్రాంత ఉద్యోగ సంఘం సభ్యులు ముందుకొచ్చి ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో విశ్రాంత సంఘం నాయకులు బాలకిష్టయ్య, జనుంపల్లి రాంచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూనె గింజల పంటలు సాగు చేయాలి

రైతులకుసా మగ్రినిఅ ందజేస్తున్న మల్లారెడ్డి

- ఏడీఆర్ మల్లారెడ్డి

బిజినేపల్లి, మార్చి 11: రైతులు నూనె గింజల పంటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలెం జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గిరిజన ఉప ప్రణాళిక పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులు సాగు చేసిన సంకర రకాలైన టీసీహెచ్ 111, ఐసీహెచ్ 66 రకాల గురించి వివరించారు. రైతులు శాస్త్రవేత్తల సూచన మేరకు నూనె గింజల పంటలను సాగు చేస్తే మంచి దిగుబడితో లాభాలు పొందవచ్చన్నారు. అనంతరం బూర్గులకుంటతండా, కీమ్యాతండా, గంగారం, గ్రామాల్లో అర్హులైన గిరిజన రైతులకు ఎరువులు, ఆముదం కోతకు సంబంధించిన పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో నలిని, వాణిశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా మడేలయ్య ఉత్సవాలు

వంగూరు, మార్చి 11 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణలు, డబ్బువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వమించారు. వా రిని రజక సోదరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, రజక సోదరులు పాల్గొన్నారు.

పంచాయతీల ఆదాయం పెంచాలి

- అవసరమున్న చోటే సీసీ రోడ్డు వేయాలి
- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

తిమ్మాజిపేట, మార్చి 11 : గ్రామ పంచాయతీల్లో ఆధాయ వనరులను పెంచాలని, ఇంటి, వాణిజ్య పన్నులు వందశాతం వసూలు చేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సిబ్బందికి సూచించారు. సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంతో పాటు ఆవంచ గ్రామ పంచాయతీలోని నర్సరీలు, పల్లెప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, సెల్ టవర్లు తదితర వాటిపై నింబధనల ప్రకారం పన్ను విధించాలన్నారు. పన్నులు లెక్కించే విధానాన్ని తిరిగి చేపట్టాలని అధికారులు ఆదేశించారు. తిమ్మాజిపేటలో 12 మంది గ్రామ పంచాయతీ కార్మికులు ఉన్నారని, ఆదాయం మాత్రం తక్కువగా ఉందని వారికి వేతనాలు ఎలా ఇస్తారని సిబ్బందిని ప్రశ్నించారు. డిసెంబర్ నుంచి జీతాలు చెల్లించకపోవడం, గ్రామ పంచాయతీ రోడ్ల పక్కల అపరిశుభ్రంగా ఉండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని, గ్రామాల్లో సీసీ రోడ్లు అవసరమైన చోటనే వేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ వేయడానికి అనుమతులు ఇవ్వమన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, వాటిని పూర్తిగా గ్రామాల్లో నియంత్రించాలన్నారు.

తిమ్మాజిపేటలోన ర్సరీనిప రిశీలిస్తున్నఅద నపుకలే క్టర్ కుమార్ దీపక్

డ్రైనేజీల చివరలో ఇంకుండు గుంతలను తప్పనిసరిగా నిర్మించాలన్నార. దీని ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి వనరులను పెంచుకోవాలని సూచించారు. నర్సరీల్లో లోకల్‌సీడ్‌ను పెంచాలని, మొక్కలుకొనే విధానాన్ని వీడాలన్నారు. క్రమం తప్పకుండా దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మిదేవి, ఎపీవో సత్యానారాయణ, కార్యదర్శులు ఉన్నారు.

కుమ్మెర జాతరలో మహిళ మృతి

నాగర్‌కర్నూల్, మార్చి 11: మండలంలోని కుమ్మెర మల్లన్న జాతరలో సోమవారం ఓ మహిళా అనుమానాస్పదంగా మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు జాతర గట్టుపై ఓ మహిళన మృతి చెందినట్లు స్థానికుల సమాచారంతో పోలీసులు వచ్చి పరిశీలించారు. మృతురాలు తాడూరు మండలం చర్లతిర్మలాపూర్‌కు చెందిన మంగమ్మ(50)గా గుర్తించారు. ఆమె గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

తాళం వేసిన ఇండ్లల్లో చోరీ

తిమ్మాజిపేట, మార్చి 11 : మండలంలోని మారేపల్లిలో తాళం వేసిన రెండ్లు ఇండ్లలో చోరీ జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెంది నకూకుట్ల ఎల్లయ్య ఆదివారం ఇంటికి తాళం వేసి భార్య పిల్లలతో కలిసి కుమ్మెర జాతరకు వెళ్లాడు. సోమవారం ఉదయం జాతరు నుంచి రాగా ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా రూ.1.5 లక్షల నగదు, రూ.1.70 లక్షల విలువగల బంగారు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు గుర్తించిం పోలీసులకు సమాచారం ఇచ్చారు. అదే గ్రామంలోని ఎల్లయ్య బం ధువు గంగసారం ఎల్లయ్య ఇంట్లో రూ.15 వేల నగదు, రూ.45 వేల విలువైన బంగా రం, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

కోడేరు, మార్చి 11: అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండ లంలోని జనుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం ..గ్రామానికి చెందిన బర్ల లింగస్వామికి చెందిన ట్రాక్టర్‌ను అదే గ్రామానికి చెందిన మహ్మద్ అవసరం ఉందని తీసుకెళ్తుండగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అదుపు తప్పి కాలువలో పడింది. దీంతో ట్రాక్టర్ నడుపుతున్న మహ్మద్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి

వంగూరు, మార్చి 11 : తప్పిపోయిన వ్యక్తి బావిలో శవమై కనిపించిన ఘటన మండలంలోని రంగాపూర్‌లో గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం మండలంలోని రఘుపతిపేట్ గ్రామానికి చెందిన రాములు(38) ఈ నెల 8న బోనాలకు అత్త గారి గ్రామమైన రంగాపూర్‌కు భార్య, పిల్లలతో కలిసి వచ్చాడు. అక్కడి నుంచి ఇంటికి వెళ్తున్నానని చెప్పి స్వగ్రామానికి వెళ్లకపోవడంతో అనుమానంతో కుటుంబసభ్యులు ఈ నెల 9న వంగూరు పోలీస్ స్టేషన్‌లో తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం రంగాపూర్ నుంచి ముకురాల వెళ్లే దారిలోని ఓ పాడుబడ్డ బావిలో శవం కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కుటుంబ సభ్యులతో కలిసి శవాన్ని పరిశీలించి తప్పిపోయిన రాములు మృతదేహంగా గుర్తించారు. మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

అచ్చంపేటలో డివిజన్ అధికారికి వినతిపత్రమిస్తున్న కార్మికులు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్

అచ్చంపేట రూరల్, మార్చి 11: గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులకు ఆరు నెల ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ పరిపాలనాధికారి తబితారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 34రోజులు సమ్మె చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కె.మాధవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యానాయక్, జీపీ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాలస్వామి, ఆశావర్కర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, శివలీల, లక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

నాగర్‌కర్నూల్, మార్చి 11: లెప్రసీ పారితోషికం చెల్లించాలంటూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య మాట్లాడారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్‌వోకు సుధాకర్‌లాల్‌కు అందజేశా రు. కార్యక్రమంలో అశోక్, గీత, శకుంతల సువర్ణ, లక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వేను రద్దు చేయాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి 11: లెప్రసీ సర్వేను రద్దు చేయాలంటూ సోమవారం ఆశ కార్యకర్తలు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి మాట్లాడారు. అనంతరం డీఏవో జమీల్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివ లీల, పద్మ, అన్నపూర్ణ, కల్పన, గౌరమ్మ పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల నిరసన

పెంట్లవెల్లి, మార్చి 11: ఎన్నికల బాండ్లను ప్రజల ముందు ఉంచాలని సీపీఎం జిల్లా నాయకులు డి. ఈశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో సీపీఎం నాయకులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు, రాజు, తిమ్మస్వామి, శివశంకర్, కృష్ణ, సురేశ్, ఆదిలక్ష్మి, గోవిం దమ్మ, చిట్టెమ్మ, కళ్యాణ్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లోడీ ఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేఆశా కార్యకర్తలు

ఎన్నికలబా ండ్లను బహిర్గతం చేయాలి

కొల్లాపూర్‌లో ఎస్‌బీఐ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 11: ఎస్‌బీఐ ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదుట సీపీఎం మండలశాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో భారీఎత్తున ఎన్నికల బాండ్లను తీసుకున్నట్లు పేర్కొన్నారు. వెంటనే బహిర్గతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎండీ సలీం, సురేందర్ పాల్గొన్నారు.

వంగూరులో...

వంగూరు, మార్చి 11 : కేంద్రంలోని మోదీ సర్కార్ బాండ్ల కొనుగోలు విధానాన్ని బహిర్గతం చేయాలని సీపీఎం కార్యదర్శి బాలస్వామి డిమాండ్ చేశారు. ఎన్నికల్లో బాండ్ల కొనుగోలు విధానాన్ని నిరసిస్తూ సోమవారం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాములు తదితరులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, మార్చి 11 : ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలంటూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏపీజీవీబీ ఎదుట ఆందోళన చేపట్టారు. బ్యాంకులు బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు పాల్గొన్నారు.

జాతరలో సెల్‌ఫోన్ల చోరీ

- తప్పించుకునే యత్నంలో గాయపడ్డ యువకులు

నాగర్‌కర్నూల్, మార్చి 11: సెల్‌ఫోన్లు చోరీ చేసి తప్పించుకునే క్రమంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డ ఘటన మండలంలోని కుమ్మెర మల్లన్న జాతరలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు సోమవారం కుమ్మెర జాతరలో ముగ్గురు యువకులు భక్తుల నుంచి 14 సెల్‌ఫోన్లు చోరీ చేశారు. గమనించిన స్థానికులు వారిని పట్టుకునేందుకు యత్నించగా ముగ్గురూ ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈక్రమంలో బిజినేపల్లి వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చారకొండ, మార్చి 11 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలో జూపల్లి శివారులో ప్రధాన రహదారిపై చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో సిర్సనగండ్ల గ్రామానికి చెందిన బచ్చనమోని జంగయ్య(42) ఆదివారం జూపల్లి గ్రామానికి బంధువుల ఇంటికివచ్చి గ్రామానికి తిరిగివెళ్లే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు గుర్తించి వారి బంధువులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఘటన స్థలాన్ని చారకొండ పోలీసులు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవఖానకు తరలిచారు. మృతుడి భార్య జంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

వైభవంగా రుద్ర మహాహోమం

ఊర్కొండ, మార్చి 11 : మండలంలోని ఊర్కొండపేటలో హరిహరా జ్ఞాన సరస్వతీ దేవాలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ దాతలు చిత్తనూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం రుద్ర హోమం తదితర పూజలు చేశారు.

కళాకారుడి కుటుంబానికి చేయూత

పెంట్లవెల్లి, మార్చి 11: మండలంలోని మల్లేశ్వరం గ్రామానికి చెందిన రంగస్థల కళాకారుడు హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందాడు. రంగస్థలంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించినా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో నియోజకవర్గ కళాకారులు సోమవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జీకే వెంకటేశ్, కార్యదర్శి యుగంధర్, మాధవగౌడ్, నాగేశ్వరరావు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా..

- రోడ్డుపై ధాన్యం ఆరబోస్తున్న రైతులు
- చర్యలు తీసుకోవాలంటున్న వాహనదారులు

తాడూరు, మార్చి 11 : ప్రమాదమని తెలిసినా రైతులు రోడ్లపై మొక్కజొన్న ధాన్యాన్ని ఆరబోస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో కాకుండా రోడ్లపై ఆరవేయడం వల్ల ప్రమాదాలు ఎదురవుతాయని వారు పేర్కొంటున్నారు. గతంలో ఎంతోమంది ప్రమాదానికి గురైన ఘటనలను వారు గుర్తు చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ధాన్యం ఆరబోయడం వల్ల రాకపోకలకు ఇబ్బందులవుతున్నాయని, ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. గతంలో తాడూరు పోలీసులు రోడ్లపై ధాన్యం ఆరబోయకూడదని రైతులకు కౌన్సెలింగ్ ఇచ్చినా యథావిధిగా ఆరబోయడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇంద్రకల్ – ఐతోల్ గ్రామంలోని ప్రధానర హదారిపైమొ క్కజొన్నఆ రబోసినరై తులు

గుండాలలో కొనసాగుతున్న జాతర

వెల్దండ, మార్చి 11 : మండలంలోని గుండాల గ్రామంలో అంబరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కోనేటిలో స్నానాలు ఆచరించి అనంతరం శివ పార్వతులను దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు

పశువులకు టీకాల పంపిణీ

అమ్రాబాద్, మార్చి 11: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కొనసాగుతున్నది. సోమవారం అమ్రాబాద్ మండలం ఏమిరెడ్డిపల్లి, ఈదులబావి గ్రామాల్లో 280 ఆవులు, 56 గేదెలకు వ్యాధినిరోధక టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి అనిల్ తెలిపారు. కార్యక్రమంలో పారా వెటర్నరీ సిబ్బంది జానకిరాములు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, మార్చి 11 : మండల కేంద్రంలోని ఆగ్రో సేవ కేంద్రాలను మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో రికార్డులు, స్టాక్ ను పరిశీలించారు. రైతులు కొన్న వాటికి రసీదులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

వెల్దండ, మార్చి 11 : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఉపాధిహామీ జిల్లా అంబుడ్స్ పర్సన్ నల్ల జంగయ్య అన్నారు. సోమవారం మండలంలోని పెద్దాపూర్, బైరాపూర్ పోస్టల్‌ను సందర్శించి కూలీల వేతనాలు అందించాలన్నారు. కూలీలు పని చేసే ప్రదేశాలను పరిశీలించి మాట్లాడారు. అనంతరం వారి సమస్యలపై ఆరా తీశారు.

డీఏలను ప్రకటించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 11 : ప్రభుత్వం పెండింగ్ డీఏలను రేపటి క్యాబినెట్ బేటిలో ప్రకటించాలని టీ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రాముడునాయక్ సోమవారం ప్రకటనలో కోరారు. ఆదివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి చర్చించడం, అలాగే పాఠశాలలకు ఉచిత విద్యుత్, పారిశుధ్య కార్మికులను నియమిస్తామని చెప్పడం శుభ పరిణామమన్నారు.

గ్రామాల్లో నాసిరకంగా సీసీ రోడ్లు : బీజేపీ

వెల్దండ, మార్చి 11 : ఉపాధిహామీ ద్వారా గ్రామాల్లో వేస్తున్న సీసీ రోడ్లు నాసిరకంగా నిర్మిస్తున్నారని మండలంలో పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో వేస్తున్న సీసీరోడ్ల నిర్మాణంలో ఇసుక ఎక్కడ వాడడం లేదని, మొత్తం డస్ట్‌ను మాత్రమే వాడుతున్నారని, వేసిన సీసీరోడ్డుకు నీటితో క్యూరింగ్ చేయకుండా వదిలేస్తున్నారని రాచూర్ బీజేపీ నాయకులు సురేష్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ ప్రకటనలో ఆరోపించారు.

ధరణి పెండింగ్ ఫైళ్ల పరిశీలన

కోడేరు, మార్చి 11: మండలంలోని ఎత్తం, మైలారం గ్రామాల్లోని ధరణి పెండింగ్ ఫైల్స్‌పై తాసీల్దార్ విజయ్‌కుమార్ సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలోని దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్‌కార్డు లింక్, ఫొటో మార్పిడీ, రిజిస్ట్రేషన్ చేసినవి, కాని వాటి డాటాను పరిశీలించారు. కార్యక్రమంలో సురేందర్, జమ్మలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడికి పరామర్శ

కొల్లాపూర్ రూరల్, మార్చి 11: పట్టణానికి చెందిన సీపీఐ నాయకుడు ఎస్.ఎం. ఫయాజ్‌ను ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకట రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలనర్సింహా, ఆనంద్ సోమవారం పరామర్శించారు. ఇటీవల ఫయాజ్ తండ్రి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను వారు పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటానపి భరోసా ఇచ్చారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

కల్వకుర్తి రూరల్, మార్చి 11 : పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ప్రభుత్వ జూనియర్‌కళాశాల, వైఆర్ఎం, ఎంజేపీ కల్వకు ర్తి, ఎంజేపీ ఊర్కొండ, కృష్ణవేణి, న్యూఎరా కళాశాలలో 1,656 విద్యార్థులకు 111 మంది గైర్హాజరు కాగా 1,545 విద్యార్థులు హాజరయ్యారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, మార్చి 11: ఐదు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన ప్రథమ సంవత్సర ప రీక్షకు మొత్తం 1,163 మంది విద్యార్థులకు 105 మంది గైర్హాజరైనట్లు పరీక్ష నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 165 మంది విద్యార్థుల కు 155 మంది, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 198 మందికి 174, ప్రగతి జూనియర్ కళాశాలలో 269 మం దికి 238, త్రివేణి కళాశాలలో 324 విద్యార్థులకు 297మంది, చైతన్య జూనియర్ కళాశాలలో 207మందికి 194మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లు వెంకటయ్య, జయమ్మ, శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.